రాగం :
తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం :
గానం :

# 56. హృదయ వీణా శ్రుతుల

ప॥ హృదయ వీణా శ్రుతుల

ఉదయ రాగము పలికి

జాతి చైతన్యమును రగిలించుమా

ప్రగతి భానుని దీప్తి తిలకించుమా ! ॥హృదయ॥

చ॥1 ఆర్తజన బాంధవుల - ఆంతర్య రేఖవై

అన్నార్తులకు బాపు - అమృత ఫల లేఖవై

కనిపించగా లేచి కదలిరావో

కరుణవై వెలుగుకై కరిగిపోవో !! ॥హృదయ॥

చ॥2 నీవు నవస్పందనా సౌజన్య మూర్తివై

నీవు యువభావనా సౌందర్య కీర్తివై

రాణించగా నీతి నిలుపరావో

జగతిలో శాంతివై నిలువలేవో !! ॥హృదయ॥